# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 207 | హైదరాబాద్ | ఆదివారం | 10- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


### ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే

## సీఎంకు సిగ్గులేదా..?

- రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం
- రైతులంటే ఎందుకంతా చులకన..?
- వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**భువనగిరి, నవంబర్ 9(ప్రజాక్షేత్రం:**

25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సంద ర్భం గా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం మిగతా 2లో..

# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్టాలు
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**ముంబై,నవంబర్9(ప్రజాక్షేత్రం:**

ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్టాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్ట డానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ మిగతా 2లో..

### దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ

## పోరాటం ఆపను

- నన్ను చంపినా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి
- అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 9 ప్రజాక్షేత్రం:**

నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మిగతా 2లో...

# ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

- ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం
- విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం
- సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక
- టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన
- ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి




**విజయవాడ/శ్రీశైలం,నవంబర్9(ప్రజాక్షేత్రం:**

భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మిగతా 2లో..

# ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

- అప్పటి వరకు నిజాలు చెబుతూనే ఉంటాం
- మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

2 లో



### రేవంత్ తాటాకు చప్పళ్లకు

# ఎవరూ బెదరరు

- కేటీఆర్ అరెస్టు చేయిస్తా అని లీకులు ఇస్తుండు
- ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు
- నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు



**మెదక్, నవంబర్ 9 ప్రజాక్షేత్రం:**

రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు మిగతా 2లో..

# ఇక స్థానిక సంస్థల ఎన్నికలు

**మంచిర్యాల, నవంబరు 09(ప్రజాక్షేత్రం):**

పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధ పడటంతో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. పంచాయతీల పాలన ఈయేడు జనవరి లో ముగియగా, జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల పాలకవర్గాల పదవీకాలం జూలైతో ముగిసింది. దీంతో స్థానిక సంస్థల పాలన ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లింది. గరిష్టంగా మూడు నెలలకు మించి ప్రత్యేకా ధికా రుల పాలన కొనసాగరాదనే నిబంధన ఉంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వానికి అనివార్యమైంది.

### రిజర్వేషన్లలో మార్పు

స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పుడున్న రిజర్వేషన్లే అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మార్పులు జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పంచాయతీ వార్డులు మొదలుకొని జడ్పీ చైర్మన్ స్థానం వరకు క్షేత్రస్థాయిలో రిజర్వేషన్లు మారనున్నాయి. ప్రస్తుతం బీసీ కులగణన సర్వే జరుగుతున్నందున రిజర్వే షన్లలోనూ మార్పులు చోటు చేసుకోనున్నాయి. బీసీ కులగణన అనంతరం ఆ సామాజిక వర్గానికి సంబంధించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటుంది. దీంతో ఇప్పుడున్న స్థానాలకు అదనంగా సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఇంతకాలం రిజర్వేషన్లు అనుకూలించక పోటీకి దూరంగా ఉన్న బీసీ సామాజిక వర్గాలకు కులగణన అనంతరం ఆ అవకాశం లభించనుంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించిన అనంతరం సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆశావహులు ఈ సారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనే కుతూహలంతో ఉన్నారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయడం ద్వారా రిజర్వేషన్లు పదేళ్ల వరకు ఉండేలా మార్పులు చేసింది. అయితే బీసీ కులగణన జరుగుతున్నందున రిజర్వేషన్లలో మార్పు అనివార్యం కానుంది. బీసీ కులగణన ప్రక్రియ ముగియగానే పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల సామగ్రి సైతం జిల్లాకు చేరింది.

### జిల్లాలో 621 గ్రామాలు....

స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని 311 గ్రామ పంచాయతీల పరిధిలోని 621 గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో రెండు పంచాయతీ డివిజన్లలో 16 మండలాలు ఉండగా, వాటి పరిధిలో మొత్తం 2730 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 3,78,912 మంది ఉండగా, ఎంపీటీసీ స్థానాలు 130, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు 16 ఉన్నాయి. 2730 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 2019లో మూడు విడతల్లో ఎన్నికలు జరుగగా, 2024 జనవరి 31తో గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగిసింది. ఈ క్రమంలో ముందుగా పంచాయతీ ఎన్నికలకు అధికారులకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటర్ల జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.





### ఆ గ్రామాల్లో ఎన్నికలు నిర్వహిస్తారా...?

మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల పరిస్థితిపై ప్రస్తుతం జోరుగా చర్చ కొనసాగుతోంది. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతుండటంతో ఏయే గ్రామాలను విలీనం చేస్తారనే చర్చ సాగుతోంది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడితే సమీప మున్సిపాలిటీ నస్పూర్‌ను విలీనం చేయనున్నారు. ఆయా మున్సిపాలిటీలతోపాటు పరిసర గ్రామాలు కూడా కార్పొరేషన్‌లో విలీనమయ్యే అవకాశం ఉంది. కార్పొరేషన్ ఏర్పాటుకు కావలసిన కనీస జనాభాను దృష్టిలో ఉంచుకుని కొన్ని గ్రామాలను విలీనం చేయక తప్పని పరిస్థితి నెలకొంది. ఇందులో భాగంగా హాజీపూర్ మండలంలోని వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట గ్రామాల విలీనం తప్పదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదే జరిగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో ఎలక్షన్లు నిర్వహిస్తారా లేదా అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి.

## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

మెదటిపేజీ తరువాయి

పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎలాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చ గలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

**ముంబై,నవంబర్9ప్రజాక్షేత్రం:**

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తుకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?

మెదటిపేజీ తరువాయి

కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయక పోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మందలించారు.

## రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు

మెదటిపేజీ తరువాయి

పంపుతున్నారని ఆయన ఆరోపించారు. మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ.. మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే.. అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు... ముంబై, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా.. అరెస్టులు చేయిస్తా.. అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు. మీ మోసాలను ఎండగట్టిండు. అందుకే నీవు కేటీఆర్ మీద పగ పట్టినవ్.. కక్ష పెంచుకున్నవ్. కానీ ఈ దాడి ఒక్క కేటీఆర్ మీద కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద, బీఆర్ఎస్ పార్టీ మీద దాడి, ప్రశ్నించే గొంతు మీద దాడిగా మేం చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అప్రజా స్వామికం. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి సీఎం, మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారు. మూసీ దురావస్థకు కారణం కాంగ్రెస్, టీడీపీల పాలననే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## ప్రతి కుటుంబ వివరాలు తప్పనిసరి

- సర్వే విధానం పరిశీలన
- ఆర్డీవో రాజేంద్రకుమార్



**మాక్లూర్ నవంబర్ 9 (ప్రజాక్షేత్రం )**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు తప్పనిసరిగా సేకరించాలని ఆర్డీవో రాజేందర్ కుమార్ ఎన్యుమరేటర్లకు ఆదేశించారు. మండల వ్యాప్తంగా సమగ్ర (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల)ఇంటింటి కుటుంబ సర్వే శనివారం ప్రారంభం కాగా, మాక్లూర్, అమ్రాద్, సింగంపల్లి తాండ గ్రామంలో అధికారులు, సిబ్బంది సర్వే చేస్తుండగా, ఆర్డీవో పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే మొదలు పెట్టామని తెలిపారు. ప్రభుత్వం అందించిన ప్రొఫార్మా ప్రకారం అన్ని కుటుంబాల వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వేకు వచ్చే వారికి ప్రతి కుటుంబం వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమాచారం ప్రతి పథకానికి, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రణాళికలకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. సర్వే చేయనున్న గ్రామాలు, వార్డ్ ల సమాచారం స్థానికులకు ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట ఎమ్మార్వో శేఖర్, ఎంపీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ

## పోరాటం ఆపను

మెదటిపేజీ తరువాయి

మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

మెదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు.

పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలి కారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారా యణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. సీ ప్లెయిన్ ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రంగులతో బాణాసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీశైల ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాల ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసు కుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేశ్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తా రని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్ని పెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిది ద్దాల్సిన అవసరం ఉందన్నారు. ' అభివృద్ధి, సంక్షేమం తెలుగు దేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుం ది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. పరిస్తితి దారుణంగా ఉండేదన్నారు.

## నిత్యవసర ధరలు తగ్గించాలని నిరసనలు సిపిఎం



**విశాఖపట్నం, నవంబర్ 9(ప్రజాక్షేత్రం):**

రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించాలని, ఒకే దేశం ఒక ఎన్నిక విధానాన్ని విరమించుకోవాలని, అందరికీ ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని పేదలకి ఇల్లు కల్పించాలని 10 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న కాలనీలో మౌలిక సౌకర్యాలు రోడ్లు కాలువలు విద్యుత్తు కొళాయిలు సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని, పెంచిన ట్రు అఫ్ చార్జీలు రద్దు చేయాలని,స్టీల్ ప్లాంట్ ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్న సూపర్ సిక్స్ వెంటనే అమలు చేయాలని అందరికీ అందుబాటులో ఇసుక తీసుకురావాలని, మహిళల పై దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ గోపాలపట్నం జోన్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి.94 వార్డులో చైతన్య నగర్ లో జోన్ కమిటీ సభ్యురాలు వెంకట్ లక్ష్మి, 97 వార్డులో వీరానగర్ లో జోన్ కార్యదర్శి డి జగన్ 98 వ వార్డు అప్పన్నపాలెంలో జోన్ కమిటీ సభ్యులు శంకరరావు తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కే అప్పలనాయుడు, ఆనంద్, కోలని ప్రజలు పాల్గొన్నారు. ఇట్లు బి.జగన్, కార్యదర్శి, గొపాలపట్నం(89-98 వార్డులకు) జోన్ కమిటీ

## కుడా చైర్మన్‌గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు నియామకం

- మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం నేతలులి




**కర్నూలు కలెక్టరేట్ :09 నవంబర్ ప్రజాక్షేత్రం**

తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశంపార్టీలో క్రియాశీల నాయకుడిగా పని చేస్తున్న తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కుడా చైర్మన్ గా నియమించడం జరిగింది.ఈ సంధర్బంగా జిల్లా కార్యాలయంలో శనివారం తెలుగుదేశంపార్టీ నాయకులు నాగరాజు యాదవ్,నంద్యాల నాగేంద్ర,వంశీధర్ రెడ్డి, యస్.అబ్బాస్, పేరపోగు రాజు, ఆదాం, షేక్షావలిలు సోమిశెట్టి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియచేశారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**కల్లూరు:- 09 నవంబర్ ప్రజాక్షేత్రం**

కల్లూరు మండలం అర్బన్ 29 వార్డు నందు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని కల్లూరు మండలం తాసిల్దార్ కే ఆంజనేయులు ఆధ్వర్యంలో షరీన్ నగర్ ఎంపీపీ స్కూల్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటర్నింగ్ అధికారి బి నవ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ శనివారం ఆదివారం రెండు రోజులు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించినట్లు తెలిపారు. సమ్మరీ విజన్ 20 25 కు సంబంధించిన 138 పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ కల్లూరు మండలంలో పోలింగ్ బూతులను పరిశీలించినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. డూప్లికేట్ డెత్ కేసులు ఉంటే ఫామ్ సెవెన్ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ అనురాధ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ సూపర్వైజర్లు కోటేశ్వరరావు నాగమద్దయ్య శ్రీనివాసులు రామాంజనేయులు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సేవకులు పోలింగ్ బూతుల ఆఫీసర్లు పాల్గొన్నారు.

## రీజనల్ మేనేజర్ విశాఖపట్నం వారు వాల్తేరు డిపో తనిఖీ

**విశాఖపట్నం, నవంబర్ 9(ప్రజాక్షేత్రం):**



రీజనల్ మేనేజర్ విశాఖపట్నం వారు వాల్తేరు డిపో తనిఖీ చేసి గ్యారేజ్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బందితో మీటింగ్ పెట్టి, బస్సులు అన్ని కండీషన్‌లో ఉంచి పరి శుభ్రమైన బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలన్నారు. స్టూడెంట్స్ రద్దీ ని దృష్టిలో ఉంచుకుని 300S సర్వీస్ ను ప్రారంభించారు.పంచారామాలు యాత్ర కు అద్భుత స్పందన ఈ వారంలో ఆరు బస్సులు ప్రయాణ మవుతున్నాయి, ఈ పంచారామ దర్శిని ప్రయాణానికి సూపర్ లగ్జరీ అయితే రూ.2150/-, అల్ట్రా డీలక్స్ అయితే రూ.2100/- గా నిర్ణయించామన్నారు.శబరిమల యాత్ర కు కొత్త బస్సులు అందుబాటులో తీసుకొచ్చామన్నారు.సిబ్బంది అందరూ ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకుని సమయపాలన పాటిస్తూ, వారితో మర్యాద పూర్వకంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాల్తేరు డిపో మేనేజర్ సుధాకర్, డిపో సూపర్ వైజర్స్, యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాల మహానాడు పేరు చెప్పుకుంటున్న స్వార్థ ఎస్సీ నాయకులను నమ్మొద్దు

- మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు
- మాల మహానాడు ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకం
- చుండూరు, కారంచేడు స్థాయిలో ఉద్యమిస్తాం



**డాబా గార్డెన్స్, నవంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

మాల మహానాడు ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకమని, తమ సంస్థ చెప్పుకొని కొంతమంది స్వార్థపర ఎస్సీ నాయకులు రాజకీయ పార్టీలతో చేతులు కలిపి మాల మహానాడును కుక్కలు చింపిన విస్తరిగా చేశారని జిల్లా, రాష్ట్ర, జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ప్రకటించుకుని ఎస్సీల సంక్షేమం కోసం ఏదో చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారని ఎస్సీలు ఇటువంటి వారిని నమ్మవద్దని మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు పిలుపునిచ్చారు. విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను విశాఖలో 19 సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేసి దళితులకు జరుగుతున్న దాడులపై నిరసిస్తూ దళిత జాతికి సే చెయ్యాలన్నా దృక్పథంతో 1994లో ఉద్యోగానికి రాజీనామా చేసి, 1995లో విశాఖ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పని చేయడం జరిగిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ నిర్ణయం చేసే ఆలోచన చేయడంతో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ హైదరాబాదు నిజాం కాలేజ్ గ్రౌండ్ లో మొదలైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చేరనని తెలిపారు. ఉత్తరాంధ్ర స్థాయిలో మాల మహానాడు స్థాపించి మల్లవరపు అర్జున్ రావు అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా తాను అనేక ఉద్యమాలు చేశామని తెలిపారు. కలెక్టరేట్ ముట్టడి, రైల్వే రోకో, 1996లో సీఎం చంద్రబాబుకు ఆనందపురం జంక్షన్ లో కాన్వాయ్ ఆపి ఎస్సీ వర్గీకరణ మూలంగా జరుగుతున్న నష్టాన్ని వినతిపత్రం సమర్పించడం జరిగిందని, నవంబరు 1996లో మాల మహానాడు మొట్ట మొదటి నిరసన ర్యాలీ నిర్వహించి ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందించి ఎస్సీలను చైతన్యవంతం చేయడమే కాకుండా శ్రీకాకుళం ఆడిటోరియంలో మాల మహానాడు బహిరంగ సభ నిర్వహించినట్లు గుర్తు చేశారు. అప్పటి రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు దివంగత పి.వి.రావు (హైదారాబాద్)ను అతిథిగా పిలిచి మాల మహానాడుకు పరిచయం చేయడం అతన్ని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు.2004లో ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. మాల మహానాడు అధ్యక్షుడిగా వ్యవహరించిన పివి రావు చనిపోయిన తర్వాత అడ్డగోలుగా మాల మహానాడుకు సంబంధం లేని వ్యక్తులు జాతీయ, రాష్ట్ర, జిల్లా మాల మహానాడు అధ్యక్షులుగా ప్రకటించుకుని కుక్కలు చింపిన విస్తరి చేశారని, విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తూ లక్షలాది రూపాయలు జీతాలు తీసుకొని, అడప ధడప కార్యక్రమాలు చేస్తూ ఎటువంటి త్యాగాలు చేయకుండానే మాల మహానాడు పేరు చెప్పుకొని స్వార్థ రాజకీయాలకు అమ్ముడుపోయారని,ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాల మహానాడు ఉత్తరాంధ్రలో పుట్టిందని, ఉత్తరాంధ్ర నాయకత్వాన్ని, నాయకుల పోరాటాలను తగ్గించే కుట్ర ఎంతకాలం సాగుతుందని ప్రశ్నించారు. ఎస్సీల సంక్షేమం, హక్కుల కోసం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ఉద్యమాన్ని ఎటువంటి గ్రూపులు లేకుండా నడిపించే నాయకుడు వస్తే సహకరిస్తానని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చుండూరు, కారంచేడు స్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో మాల మహానాడు విజయ నగరం కన్వీనర్ ఎం.వీ. శివ, విశాఖ కన్వీనర్ కే.ఈశ్వర్ వీర కుమార్, భీమిలి మండలం అధ్యక్షుడు ప్రసాద్, బీ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11నుండి 17వ తేదీ వరకు కార్తిక మాసం విశిష్టతపై ధార్మిక ప్రవచన సప్తాహం

- ఓర్వకల్లోని జీవేశ్వర స్వామి దేవస్థానంలో
- 13వ తేదీ నాలుగు కేంద్రాలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు
- 15వ తేదీ రెండు కేంద్రాలలో కార్తిక దీపోత్సవం


**ఓర్వకల్ 09 నవంబర్ ప్రజాక్షేత్రం**



కార్తిక మాస విశిష్టతపై కర్నూలు జిల్లా, మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ధార్మిక ప్రవచకులచే ధార్మిక ప్రవచన సప్తాహం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను, బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13వ తేదీ కల్లూరు మండలం, పర్ల ఎస్సీ కాలనీ, గూడూరు లోని ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశ వస్వామి దేవస్థానం, నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీలలోని శ్రీ చెన్నకేశవస్వామి, రామాలయం నందు మంగళ కైశిక ద్వాదశి వేడుకలు, మరియు 15వ తేదీ ఓర్వకల్లు మరియు ఆళ్ళగడ్డ నందు కార్తిక దీపోత్స వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగనున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఋగ్వేద మరియు జ్యోతిష్య పండితులు విరివింటి ఫణి శశాంక శర్మ, ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.వెంగళ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.రమేశ్ శెట్టి, కొమ్ముచెరువు శ్రీ వీరాం జనేయ స్వామి దేవస్థానం కోశాధికారి చిత్రాల వీరయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, అయ్యప్ప మరియు శివ దీక్షా స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా గురుకుల పాఠశాల కళాశాలలో గల సమస్యలను తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి ప్రజాక్షేత్రం: నవంబర్ 9**



ములకలపల్లి మండల కేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాల కళాశాల నందు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయం మొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి పర్యటనలో బాలికలు తెలపగా నేడు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ ప్రభాకర్ రావు గారు జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి గారు సంబంధిత అధికారుల తో కలిసి కళాశాలను సందర్శించి సమస్యలు తెలుసుకుని మూడు రోజుల్లో నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు కళాశాలలో సెలవు దినం సందర్భంగా తల్లిదండ్రులతో ముచ్చటిస్తున్న విద్యార్థినుల తో మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి గారు కొద్దిసేపు మాట్లాడి హాస్టల్లో వసతులపై ఆరా తీశారు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు శనగపాటి రవి గారు, సురభి రాజేష్ గారు, ఆశారావుపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి సుమిత్ గారు ఏఈ గారు హాస్టల్ ప్రిన్సిపాల్ గారు మరియు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు......



## మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే జారె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజాక్షేత్రం :నవంబర్ 9**





ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు దమ్మపేట మండలం తొట్టి పంపు గ్రామంలో స్థానికులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించి స్థానికంగా ఉన్న సమస్యలు పరిశీలించి త్వరలోనే నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తాన ని గ్రామస్తులకు హామీ ఇచ్చారు అనంత రం ఇటీవల మరణించిన పూనెం పాల మ్మ, మెచ్చు భద్రమ్మ గారి చిత్రపటాలకు నమస్కరించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలి పారు, అనారోగ్యంతో బాధపడు తూ హాస్పిట ల్లో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు న్న సున్నం రాములమ్మ గారిని, ఊకే విజయ్ గారి కుమార్తె ను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఏమైనా వైద్యం అవసరమైతే తనను సంప్రదిం చాలని ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తానని భరో సా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు...

## అంగరంగ వైభముగా అప్పన్న స్వామి వారి నిత్య కల్యాణం



**సింహాచలం, నవంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి...


- బంగి శ్రీధర్




**కర్నూలు : 09 నవంబర్ ప్రజాక్షేత్రం**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణ ఆర్థిక ప్రయోజనం కలిగేలా ఐఆర్‌ను ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ డిమాండ్ చేశారు.పెరిగిన నిత్యవసర ధరలు మధ్యతరగతి ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు భారంగా మారినందున త్వరలోనే పీఆర్సీ ని అమలు చేయాలన్నారు. కర్నూలు బిక్యాంప్ కార్యాలయంలో జిల్లా, తాలుకా అధ్యక్ష కార్యదర్శులు సమావేశం నిర్వహించారు.సంఘం నిర్మాణా త్మకంగా బలోపేతం చేసి, ఉద్యోగుల సంక్షేమం కోసం క్రియాత్మకంగా పని చేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సురేష్ రెడ్డి, సిటీ అధ్యక్షుడు మురళీధర్ నాయుడు,సిటీ సెక్రటరీ చిన్నిక్రిష్ణ తో పాటు 40మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 9**

అశ్వరావుపేట పరిధిలోని గెస్ట్ హౌస్ ఏరియా అంగన్వాడీ కేంద్రం టీచర్ %N%. ఉషాదేవి హెల్పర్ పి. రాధ సామూహిక సీమంతాలు జరపడం జరిగింది గర్భిణీ స్త్రీలకి చీర, జాకెట్, గాజులు, పసుపు కుంకుమ పువ్వులు పళ్ళు ఇవ్వడం జరిగింది ఏరియా తల్లులు ప్రీ స్కూల్ చిల్డ్రన్స్ వారి పేరెంట్స్ హాజరైనారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

ఆదివారం 10 నవంబర్ 2024

# విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి


- అడవివరం గురుకుల పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలన, ఉత్తమ విద్యార్థులకు అవార్డులు, ధృవీకరణ పత్రాల బహూకరణ



విశాఖపట్టణం, నవంబర్ 09(ప్రజాక్షేత్రం):

విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని, దానికి గల కసరత్తును చేయాలని గురుకుల పాఠశాల బోధకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. విద్యార్థుల తప్పొప్పులను సరిదిద్ది వారిని మంచి మార్గంలో పయనింపజేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని, అనుక్షణం వారిని కంటికిరెప్పలా చూసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం అడవివరం ఎస్సీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను ఆసాంతం ఆసక్తిగా చూసిన కలెక్టర్.. ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. తప్పులను సరిదిద్దాలని, మనసుతో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొక్కబడిగా పని చేయొద్దని, అంకితభావంతో బోధన చేయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని హితవు పలికారు. అనంతరం అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించిన ఆయన నిర్వాహకులను, విద్యార్థులను అభినందించారు. డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిని ఆరుగురు విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ క్రమంలో పాఠశాల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని, విద్యార్థుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ రూపవతి, ఇతర బోధకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమన్యాయం కోసమే సమగ్ర సర్వే-ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి



ఆర్మూర్ నవంబర్:09(ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో ఆయన పాల్గొని స్థానిక ప్రజలకు సమగ్ర సర్వే పై విశ్లేషించారు. ఈ సర్వే తో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పదవ వార్డులో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. కుటుంబంలోని సభ్యుల వివరాల గురించి అధికారులు అడిగి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు కొంతం మంజుల మురళి, వనం శేఖర్, భాగ్యలక్ష్మి శివ, మాజీ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె బబ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు, కరెంటు లైన్ ఏర్పాటు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ప్రజాక్షేత్రం: నవంబర్ 9

చంద్రుగొండ మండలం మంగయ్య బంజారా స్టేజి నుంచి శివాలయం వరకు బీటీ రోడ్డు, కరెంట్ లైన్ మంజూరు చేయాలని బీజేపీ నాయకులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆ ప్రాంత రోడ్డును పరిశీలించి మాట్లాడారు. చంద్రుగొండ, జూలూరుపాడు మండలానికి మధ్యలో ఈ శివాలయం ఉంటుందన్నారు. ఈ రోడ్డు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా పలు గ్రామాలకు రాకపోకలు జరుగుతాయని చెప్పారు.

## పోలీసుల ఆధ్వర్యంలో పోడు భూములపై అవగాహన సదస్సు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ప్రజాక్షేత్రం: నవంబర్ 9

చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో పోడు భూముల అవగాహన సదస్సును శనివారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సదస్సులో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, స్థానిక ఎస్ఐ జి స్వప్న, ఫారెస్ట్ రేంజర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని బాలుడు మృతి



ఓర్వకల్లు 09 నవంబర్ ( ప్రజాక్షేత్రం )

తేది 08.11.2024 నాడు ఉదయము సుమారు 09.30 గంటల సమయమప్పుడు ఓర్వకల్లు మండలము, లోద్దిపల్లి గ్రామము లోని పొడుపు భవనము దగ్గర లోద్దిపల్లి గ్రామానికి చెందిన రెడ్డిపోగు సంతోష్ కుమార్, వయసు 05 సం!!లు, తండ్రి శేఖర్ అను బాలుడు రోడ్ దాటుతుండగా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బోయ ఆనంద్ అను ఆటో డ్రైవర తన ఆటో ను అతి వేగముగా, నిర్లక్షము గా నడిపి సంతోష్ కుమార్ ను గుద్దగా, సంతోష్ కుమార్ కు రక్త గాయాలు అయి, చికిత్స పొందుతూ కోలుకోన లేక చనిపోయినాడు అని మృతుడి తనది శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడము అయినది.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

దమ్మపేట ప్రజాక్షేత్రం : నవంబర్ 9



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ దమ్మపేట మండలం చిల్లగుంపు గ్రామంలో కాకా వెంకటేష్ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ జరిగింది ఈ సభకు ముందు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సభ లో సిపిఐ %ml% మాస్ లైన్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ భూమి కోసం, బుక్తి కోసం, దేశ ప్రజల విముక్తి కోసం, ప్రజఉద్యమాల్ని నిర్మిస్తు ప్రజల కోసం తమ అమూల్య మైన ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టుల త్యాగాలు మరవద్దని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలే ప్రాణంగా సిద్ధాంతమే ఊపిరిగా మనసులో నింపుకొని కడుపులో మాట బయట పెట్టకుండా అమరుల ఆశయాలను శిఖరాలకు ఎత్తిచూపుతూ కుటుంబాలను సైతం విడిచిపెట్టి గ్రామ స్థాయి నుంచి ప్రపంచ ప్రజల ఐక్యత కోసం పోరాడి అమరులైనటువంటి పొట్ల రామ నరసయ్య, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, ఎల్లన్న, లింగన్న, దొరన్న, బాటన్న,ధర్మన్న, కాచినపల్లి అమరవీరులు కోటన్న, పరశురామన్న, చింత లక్ష్మి, నంబూరి సీతారామరాజు, సుసేన, రాయల చంద్రశేఖర్ లాంటి ఎందరో నాయకులు పోలీసుల దొంగ ఎదురుకాల్పుల్లో అమరులైనారని వారి ఆశయాలను కొనసాగించడమే, మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు అమరుల బాటలో మనమందరం నడుద్దామని దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు మనమందరం పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెల్లం నగేష్ బొగ్గం రాజులు, కుంజా పాపారావు, రాజ్ కుమార్,సోయం నగేష్,బొగ్గం రాము, తొడం బుజ్జి, కాకా బజారు వరలక్ష్మి, రాధ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగు రైతులకు అవగాహన కల్పించండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ప్రజాక్షేత్రం : నవంబర్ 9

మునగ సాగు రైతులకు అవగాహన కల్పించాలని ఏపీవో శ్రీనుని జెడ్పీ సీఈవో చంద్రశేఖర్ ఆదేశించారు. మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన రైతు కోటయ్య సాగు చేస్తున్న మునగ సాగు పంటను ఆయన పరిశీలించారు. మునగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం గురించి తెలియజేయాలన్నారు. అత్యధికంగా మునగ సాగుపై దృష్టి సారించేలా కార్యచరణ చేపట్టాలని అన్నారు. తాహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ ఆయన వెంట ఉన్నారు.

# ప్రజా సేవే లక్ష్యం..

- రేకులషెడ్డు నిర్మాణానికి "వాసుపల్లి" రూ.5000లు ఆర్థిక సాయం



విశాఖపట్నం, నవంబర్ 9(ప్రజాక్షేత్రం):

దుకాణం రేకుల షెడ్డు నిర్మాణానికి పేద మహిళకు రూ 5000 లను దక్షిణ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేయూత నందించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం రాపాడ లక్ష్మి కి రూ.5000 ల సొంత నిధులను వాసుపల్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో స్టూడియో షెడ్డు నిర్మాణానికి తన వంతు సాయం అందించానన్నారు. సేవే పరమావధిగా ప్రజలే దేవుళ్ళుగా భావిస్తూ దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు తనకి కుటుంబ సభ్యులేనని వారి కష్టంలో తనకు తోచినైన సహాయం అందించడం బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు నిత్యం ప్రజలతో ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అనేక పథకాలు చేరువ చేశామన్నారు. నేడు దైవ నిర్ణయంలో ప్రజల తీర్పులో అధికారంలో లేనప్పటికీ ఒకే విధంగా సేవలు అందించాలని దృక్పథంతో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు మదర్ తెరిసా ఆదర్శంగా బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం ప్రజా సేవలో ఉంటామని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజా సమస్యలపై వినతుల వెల్లువ

- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ దృష్టికి ఈస్ట్ కోస్ట్ రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు గెజిటెడ్ హోదా కల్పించాలని వినతి.
- అనకాపల్లి క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ గారు.
- బాధితుల సమక్షంలో ప్రభుత్వాధికారుల దృష్టికి పలు సమస్యలు.
- సంబంధిత ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



అనకాపల్లి, నవంబర్ 9 (ప్రజాసేత్రం):

అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ గారు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురిచేసిన కూటమి కార్యకర్తలు తమ సమస్యలను విన్నవించారు. అనకాపల్లి పట్టణం నుండి ఇటీవల జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన సంతోష్ ని అభినందించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని దానికి కావాల్సిన తోడ్పాటును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖపట్నం ఈస్ట్ కోస్ట్ రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు గెజిటెడ్ హోదా కల్పించాలని వినతి పత్రం అందజేశారు. పలు నియోజకవర్గాల నుండి కార్యాల య మునకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, సహ నంతో వారి విన్నపాలను విని వారికి సామరస్యంగా సమాధానం ఇస్తూ సదరు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. పలు సమస్యలుకు సంబంధిత ప్రభుత్వ అధికారులుతో చరవాణి లో మాట్లాడి తక్షణ పరిష్కర మార్గం చూపించారు. ఈ సందర్భంగా గతంలో ఎంపీ కి విన్నవించిన సమస్య పరిష్కారం అయిందని పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతి చెందిన రిపోర్టర్ రాజేష్ లాల్ చిత్రపటానికి ఘన నివాళులు

ప్రజాక్షేత్రం:ఆర్మూర్

ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవ నాథ పురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజేష్ లాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు రెండు నిమిషాల శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనాథ పురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్(పార్దెం),ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ముద్ర కొల,ప్రధాన కార్య దర్శి మహేష్,కోశాధికారి మహిపాల్, మాజీ అధ్యక్షులు గంగమోహన్, గంధం చిరంజీవి, ఎశ్వని నితీష్, శ్రీనివాస్,




రాజేందర్, దినేష్, గణేష్, వినోద్, లిక్కి శ్రావణ్, షికారి శ్రీనివాస్, బడార్ గణేష్, బొడ్డు శ్రావణ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం

## - టీవీకే అధ్యక్షుడు విజయ్

చెన్నై నవంబర్ 09 (ప్రజాక్షేత్రం):

రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్న ట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయ వంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీలను విజయ్ తీవ్రంగా విమర్శించారు. ఏడ్చేవారిని ఎవరు నమ్ముతారు.. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026 లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతి పక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడు లో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయక త్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితు ల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పని చేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

- 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.
- ఆనాటి రోజులు మరువలేనివి.



పెద్దేముల్ నవంబర్ 9(ప్రజాక్షేత్రం):

పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 1994-95 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు,ఆనాటి ఉపాధ్యాయులతో కలిసి శనివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆనాటి గురువులను శాలువలు పూల దండలతో సన్మానించి గురువుల చేత ఆశీర్వాదం పొందారు. అనంతరం అందరు కలిసి ఆనాటి రోజులను గుర్తు చేసుకుని, ఆ రోజులే బాగుండేవి అని అన్నారు. ఆ రోజుల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య ఉన్న బంధం గురించి వారి మాటల్లో వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు గుర్తుగా, పాఠశాల యొక్క "నేమ్ బోర్డును" నిర్మించి ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఒక విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకుంటే మొదటగా సంతోష పడేది గురువు అని గుర్తు చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో మీరు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు.. పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. చివరగా పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆటపాటలతో అందర్నీ ఉత్తేజపరిచి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు గూఢచారి, గాలయ్య, సంధ్యారాణి, జగదాంబ, ఆనందం, కాశీనాథ్, కిషన్ రావు,విద్యార్థులు.. శ్రీకాంత్ రెడ్డి, నరసింహ రాజ్, అహ్మద్, ప్రభు, వెంకట్, సమ్మమ్మ, రామ్ చంద్రి, అఙ్లుబ్, సర్వేశం, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుర్మే సంఘం సభ్యులు

నిజామాబాద్ నవంబర్:09 (ప్రజాక్షేత్రం):



నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కేజీ సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలూర్ గ్రామం కురుమే సంఘం సభ్యులు భోజన్న,రాజు పూలమాల శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీ సురేష్ వారు మరెన్నో ఉన్నత స్థాయిలకు ఎదగాలని అన్నారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ళ అరెస్టు

- నలుగురు పరారైనట్లు పోలీసుల వెల్లడి.
- నిందితుల నుండి 8300 స్వాధీనం.



పెద్దేముల్ నవంబరు 9(ప్రజాక్షేత్రం):

పెద్దేముల్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో బహిరంగ స్థలంలో గల గుట్ట దగ్గర ఉన్న ఓ చెట్టు కింద పేకాట ఆడుతున్న వారిలో, నాగులపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు.. బాలప్ప గారి వీరారెడ్డి, జక్కల శ్రీనివాస్, మట్ట నరసింహులు లను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై గిరి వెల్లడించారు. ఎస్సై గిరి తెలిపిన వివరాల ప్రకారం.. నాగులపల్లి గ్రామ శివారులోని బహిరంగ స్థలంలో గల చెట్టు కింద పేకాట ఆడుతున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు, పోలీసులు దాడి చేయగా మొత్తం ఏడు మంది వ్యక్తులలో ముగ్గురు దొరకగా, మరో నలుగురు పరారైనట్లు ఆయన తెలిపారు. ముగ్గురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. మిగతా నలుగురు.. నర్సాపూర్ గ్రామానికి చెందిన మల్లేశం, గోపాల్పూర్ గ్రామానికి చెందిన ఈడిగి శ్రీనివాస్, నాగులపల్లి గ్రామానికి చెందిన దాసరి రవి, బోయిని విటల్ ల కోసం గాలింపు చర్యలు చేపట్టి అదుపులోకి తీసుకుంటామని అన్నారు. ఈ క్రమంలో నిందితుల నుండి నగదు రూ.8300లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.కాగా నిందితుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మాక్లూర్ నవంబర్ 9 (ప్రజాక్షేత్రం )

ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో కురుమ సంగం ముందుంటారు. అని మరోసారి నిరూపించారు.శనివారం మాక్లూర్ మండలం వల్లభ పూర్ గ్రామానికి చెందిన కురుమ శేఖర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి 26,000 రూ"లు జిల్లా కురుమ సంఘం, మండల, జిల్లా యూత్ సంఘం వారు మృతుడి భార్యకు ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల కురుమ సంగం నాయకులు గణేష్,అశోక్, పోతన్న, గంగాధర్,రవి,సతీష్,జవహర్,లక్ష్మన్,భూమన్న,తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా 'పామేన భీమ్ భరత్' జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిని చాటిన కేఎన్ఆర్ టీం
- ఆసుపత్రుల్లో, పాఠశాలలో పండ్లు,గుడ్లు పంపిణీ
- సకల దేవుళ్ల ఆశీస్సులతో భీమ్ భరత్ నిండు నూరేండ్లు వర్ధిల్లాలని వేడుకోలు



మొయినాబాద్ నవంబర్ 09 (ప్రజాక్షేత్రం):



కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ పామేన భీమ్ భరత్ జన్మది న వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పండుగలా జరిగాయి. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భీమ్ భరత్ నివాసం కోలాహలంగా మారింది. శుక్రవారం రాత్రి, ఉదయం నుండే శుభాకాంక్షలు చాటెందుకు ప్రజలు పుదీనా దండలతో బారులు తీరగా..కేక్ ను కట్‌చేసిన అనంతరం అభిమానులు బాణాసంచా కాల్చారు. భీమ్ భరత్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. భీమ్ భరత్. .జన్మదినం వేళ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. అయితే చేవె ళ్ళ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొట్టం నర్సింహా రెడ్డి (కేఎన్ఆర్)టీం మాత్రం వినుత్నంగా ఉద యం నుండే మొయినాబాద్, చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రుల్లో, కేతి రెడ్డి పల్లి ప్రాధమికొన్నత పాఠశాలలో దాదాపు 300 పై చిలుకు వారి కి పండ్లు,గుడ్లు పంపిణి చేసి స్ఫూర్తినిచాటి ఆదర్శంగా నిలిచారు.

## గోపులారం గ్రామంలో ఘనంగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ జన్మదిన వేడుకలు



శంకర్ పల్లి నవంబర్ 09 (ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పొడవు నాగమణి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయితీ ఆవరణలో పార్టీ అధ్యక్షురాలు నాగమణి కేక్ కట్ చేసి గ్రామస్తులకు కేక్ పంచి పెట్టారు. అనంతరం ఆమె భీమ్ భరత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో పార్టీ గ్రామ మహిళా ఉపాధ్యక్షురాలు పొడువు ఎట్టమ్మ, పొడువు యాదగిరి, బురిగళ్ల సామయ్య, తొంద మల్లేష్, తొండ పార్వతమ్మ, నర్సనోళ్ల రాములు, పొడువు రాంచెందర్, భూషన్న గారి భూపాల్, మెసన్నగారి లలిత, తొండ గొట్టయ్య పాల్గొన్నారు.

## ఘనంగ భీం భరత్ జన్మదిన వేడుకలు



మొయినాబాద్ నవంబర్ 09(ప్రజాక్షేత్రం):

మండలంలోని హిమాయత్ నగర్ రివెన్యూలో గల తన సొంత నివాసంలో పమేనా భీం భరత్ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు ఉదయం నుండి మొదలుకొని సాయంత్రం వరకు కొనసాగుతున్నాయి తన ఇంటికి వచ్చిన ప్రతి కార్యకర్త కు నాయకులకు భోజనాలు సిద్ధం చేసారు. కాంగ్రెస్ పార్టీ నేత లు కూడా వందల సంఖ్యలో వచ్చా.రు భీం భరత్ ఇల్లంతా హడావిడి సందర్భం నెలకొంది భీం భరత్ మాట్లాడుతు నా జన్మదిన వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలి పారు. అనంతరం చిన్నమంగళారం గ్రామం నుండి గజ మాల లు తీసుకొని గన్నేపగా నర్సింగ్ రావ్ ఆధ్వర్యంలో గజమల వేసి బాణ సంచలు కాల్చారు. ఈ కార్యక్రమంలో గన్నేపగా నర్సింగ్ రావ్,అవిషిపేట ఆంజనేయులు, గన్నేపగ పాండు, రాజు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.


## బీరప్ప జాతరకు రావాలని తెలంగాణ చీఫ్ విప్‌కు ఆహ్వానం

షాబాద్ నవంబర్ 09 (ప్రజాక్షేత్రం):

మండలంలోని హైతాబాద్‌లో ఈ నెల 18న జరిగే బీరప్ప జాతరకు రావాలని తెలంగాణ చీఫ్‌విప్ బీర్లఐలయ్యకు రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్య క్షుడు సూద యాదయ్య, రాష్ట్ర కురుమ సంఘం ఊపాధ్యక్షుడు సదానందం, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు నర్సింలు ఆహ్వా నం పత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో ప్రభాకర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మరకత ఆంజనేయ ఆలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



శంకర్ పల్లి నవంబర్ 09 (ప్రజాక్షేత్రం):

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి లోని సింగాపురం పదవ వార్డులో గల మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు స్వామివారి దీవెనలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీ కోరుకున్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బిజెపి అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి విట్టలయ్య మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, నాయకులు వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ అధ్యక్షులు సురేష్, మాజీ సర్పంచ్ బయన్న, దయాకర్ రెడ్డి, యూత్ అసోసియేషన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కక్షపూరితంగా వ్యక్తిపై దాడి

నిజామాబాద్ నవంబర్:09(ప్రజాక్షేత్రం):



కక్షపూరితంగా తన తమ్ముడి కొడుకే చితకబాదాడు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన మిరియాల సీతారాం ను శుక్రవారం రాత్రి ఇష్ట రహితంగా తన సొంత తమ్ముడు కొడుకే కొట్టాడు.దీన్ని గమనించిన ఇరుగు పొరుగువారు వారిని ఆపారు.బాధితుడు మాట్లాడుతూ మిరియాల సురేష్ తల్లి సాయమ్మ వీరు కక్షపూరితంగానే కొట్టాడని చంపడానికి ట్రై చేశాడని ఇరువురు వారు ఆపడంతో గొడవ సర్దు మరిగిందని అన్నారు.బాధితుడిని రాత్రి ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు చేరుకొని నిందితుడు పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## సీఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



ఆర్మూర్ నవంబర్:09(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ ఇంటెలిజెంట్ సిఐగా బాధ్యతలు నిర్వహించిన సత్య నారా యణ గౌడ్ బదిలీపై ఆర్మూర్ సీఐగా వచ్చారు. శనివారం సత్యనారాయణ గౌడ్ సీఐ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ తరుపున స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, వైస్ ఎంపీపీ ఈ గంగాధర్, సీనియర్ నాయకులు పోల సుధాకర్, మీర శ్రావణ్ యువజన విభాగం మండల అధ్యక్షులు అగ్గూ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# గేమ్ ఛేంజర్ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్

# సూపర్ స్టార్ లెగసీ శివ కార్తికేయన్ కొనసాగిస్తాడా..?



కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ పూర్తిగా రాజకీయ నాయకుడిగా మారబోతున్న నేపథ్యంలో ఆయన సినీ వారసత్వం ను కొనసాగించేది ఎవరు, తమిళ సినిమా ఇండస్ట్రీలో విజయ్ తర్వాత ఆ స్థానంను దక్కించుకునేది ఎవురు, సూపర్ స్టార్ లెగసీని కంటిన్యూ చేసేది ఎవరు అంటూ గత కొన్ని రోజులుగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సమయంలో శివ కార్తికేయన్ గురించిన చర్చ ఒకటి సాగుతోంది. విజయ్ గత చిత్రం ది గోట్ లో శివ కార్తికేయన్ చిన్న పాత్రలో కనిపించారు. ఆ పాత్ర చేయడం ద్వారా విజయ్ కి శివ కార్తికేయన్ ఎంతటి ఆప్తుడో క్లారిటీ వచ్చింది. అందుకే విజయ్ తన లెగసీని శివ కార్తికేయన్ తో కంటిన్యూ చేసే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. శివ కార్తికేయన్ తాజాగా 'అమరన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సాయి పల్లవి హీరోయిన్‌గా రూపొందిన అమరన్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అన్ని భాషల్లోనూ బ్రేక్ ఈవెన్ వసూళ్లు సొంతం చేసుకుంది. సినిమా సక్సెస్ నేపథ్యంలో శివ కార్తికేయన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలోనే మీరు విజయ్ గారి సినిమా లెగసీని కంటిన్యూ చేయబోతున్నారా అంటూ ప్రశ్నించిన సమయంలో శివ కార్తికేయన్ స్పందిస్తూ అది సాధ్యం అయ్యేది కాదని, ఆ లెగసీని ఎవరూ కంటిన్యూ చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఆ ఇంటర్వ్యూలో శివ కార్తికేయన్ మాట్లాడుతూ... విజయ్ సర్ గొప్ప నటుడు. ఆయన 30 ఏళ్ల సినీ కెరీర్ లో ఎన్నో ఎత్తు పల్లాలను చూశారు. ఆయన ఈ స్థాయికి రావడం అంత ఈజీగా జరగలేదు. ఎంతగానో పోరాటం చేసి ఆయన ఈ స్థాయికి చేరుకున్నారు. ఆయనతో కలిసి నటించడం గొప్ప అనుభవం. ఆయన సినిమాలు చూసి స్ఫూర్తి పొంది ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేను ఆయన లెగసీని కంటిన్యూ చేయడం అనేది సాధ్యం కాని విషయం అన్నాడు. ఆయన కంటూ సొంతంగా లెగసీ ఉంది. ఆయన గొప్పతనం, ఆయన స్టార్‌డంను మ్యాచ్ చేయడం అంత సులభమైన విషయం కానే కాదని శివ కార్తికేయన్ అన్నారు. విజయ్ హీరోగా నటించిన ది గోట్ సినిమాలో ఒక సన్నివేశంలో విజయ్ తన బాధ్యతలను శివ కార్తికేయన్ కి అప్పగిస్తున్నట్లుగా చూపించారు. అందుకే విజయ్ తదుపరి ఆయన లెగసీని శివ కార్తికేయన్ కంటిన్యూ చేస్తారు అంటూ ఫ్యాన్స్ తో పాటు చాలా మంది ఆ సన్నివేశం ఆధారంగా ప్రచారం చేయడం మొదలు పెట్టారు. అయితే శివ కార్తికేయన్ మాత్రం అది సినిమా సన్నివేశం వరకు మాత్రమే, విజయ్ సర్ లెగసీ కంటిన్యూ చేయడం అనేది చిన్న విషయం కాదని, అది సాధ్యం అయ్యేది కానే కాదు అంటూ ఇంటర్వ్యూలో బదులు ఇచ్చారు. విజయ్ ఫ్యాన్స్ ఇప్పుడు మొత్తం శివ కార్తికేయన్ వైపు మొగ్గు చూపుతున్నారని, అందుకే అమరన్ సినిమాకు మంచి వసూళ్లు వచ్చాయి అంటూ తమిళ మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

బాలీవుడ్‌లో ఇప్పుడున్న పాన్ ఇండియా రేంజ్ స్టార్ హీరోయిన్లలో కియారా అద్వానీ ఒకరు. అంతలా ఈ అమ్మడు సుదీర్ఘ కాలంగా తనదైన చిత్రాలతో ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. అదే సమయంలో అందంతోనూ మెప్పిస్తూ ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇలా కియారా అద్వానీ నార్త్‌తో పాటు సౌత్‌లోనూ వరుసగా అవకాశాలను అందుకుంటూ ఏమాత్రం తీరిక లేకుండా గడుపుతోంది. కియారా అద్వానీ ఇప్పటికే ఎన్నో బాలీవుడ్ సినిమాల్లో మెరిసింది. అలాగే, 'వినయ విధేయ రామ' చిత్రంతో తెలుగులోకి సైతం వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు మరోసారి రామ్ చరణ్ సరసన 'గేమ్ చేంజర్' సినిమాలో నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ కూడా పూర్తైంది. ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాబోతున్న 'గేమ్ చేంజర్' సినిమా నుంచి నవంబర్ 9వ తేదీన టీజర్‌ను రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా దీని నుంచి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో కియారా అద్వానీ గ్లామరస్ లుక్‌తో దర్శనం ఇచ్చింది. ఇందులో ఈ భామ ఎవరూ ఊహించని రీతిలో స్టైలిష్ డ్రెస్ వేసుకుని గ్లామర్ షో ద్వారా కుర్రాళ్లను కవ్విస్తోంది. ఇక, ఇవే డ్రెస్‌తో దిగిన ఫొటోలను కూడా కియారా అద్వానీ సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేసింది. వీటిలో సైతం ఈ సుందరాంగి డిఫరెంట్ ఫోజులు ఇస్తూ ఓ రేంజ్‌లో స్టిల్స్ ఇస్తూ కనిపించింది. ఫలితంగా ఈ పిక్స్‌లో కియారా అద్వానీ అందాలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అలా ఈ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ షేర్ చేసిన పిక్స్ అన్నీ భారీ రెస్పాన్స్ అందుకుని వైరల్‌గా మారాయి. ఇక, కియారా అద్వానీ ప్రస్తుతం 'గేమ్ చేంజర్' మూవీతో పాటు కన్నడ స్టార్ యశ్‌తో 'ట్యాక్సిక్'లో నటిస్తోంది. ఇవి మాత్రమే కాదు.. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న 'వార్ 2' మూవీలో సైతం కియారా అద్వానీ హీరోయిన్‌గా చేస్తోంది. ఇదంతా పక్కన పెడితే తాజాగా వదిలిన పోస్టర్, షేర్ చేసిన ఫొటోలతో ఈ భామ పేరు ట్రెండ్ అవుతోంది.



## టబు 'జూలియా రాబర్ట్స్ ఆఫ్ ఇండియా' అంటూ ప్రశంస



ఒక నటి ప్రతిభ గురించి చెప్పుకోవాలంటే.. తన చరిత్రను తవ్వాలి. అలా ఈ నటి చరిత్ర మూలాల్ని పరిశోధిస్తే ఎన్నో గొప్ప నట ప్రదర్శనలు... గ్లామర్ తో పాటు ప్రయోగాత్మకత, హద్దులు చెరిపేసిన నట ప్రదర్శన, ఎనర్జీ తనలో కనిపిస్తాయి. అందుకే ఈ హైదరాబాదీ మూలాలున్న నటిని బాలీవుడ్ సముచితంగా గౌరవించింది. ఎన్నో ఫిలింఫేర్ లు..లెక్క లేనన్ని స్థానిక అవార్డులు రివార్డులు తన కెరీర్ లో ఉన్నాయి. జాతీయ ఉత్తమ నటిగా పురస్కారం తనను వెతుక్కుంటూ వచ్చింది. ఒక రకంగా ఈ నటి ప్రతిభ గురించి తెలిసిన వారు %-%జూలియా రాబర్ట్స్ ఆఫ్ ఇండియా అని కీర్తించేందుకు వెనకాడరు. దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న ఆమె మరెవరో కాదు.. ది గ్రేట్ టబు. హైదరాబాదీ అమ్మాయి. తెలుగు, హిందీ చిత్రసీమల్లో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన మేటి కథానాయిక. చాందిని బార్ చిత్రంలో తన ప్రదర్శనకు జాతీయ ఉత్తమ నటిగా పురస్కారం దక్కింది. ప్రస్తుతం టబు %-%డూన్: ప్రొఫెసీ అనే హాలీవుడ్ చిత్రంలో నటించింది. డూన్ స్పిన్-ఆఫ్ సిరీస్‌లో తాజా చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఎమిలీ వాట్సన్, ఒలివియా విలియమ్స్, మార్క్ స్ట్రాంగ్ లాంటి ఉత్తమ అంతర్జాతీయ తారలతో కలిసి డ్యూన్: ప్రొఫెసీ ట్రైలర్‌లో టబు నటించింది. ట్రైలర్ లో తన పాత్ర ప్రాధాన్యత కూడా ఎలివేట్ అయింది. భారతీయ అభిమానులతో పాటు, టబు సహనటి ఎమిలీ కూడా ఇటీవల జరిగిన ప్యానెల్ చర్చలో తనపై ప్రశంసలు కురిపించారు. NYCC (న్యూయార్క్ కామిక్ కాన్)లో అభిమానులు మీడియాతో సంభాషిస్తున్నప్పుడు ప్రముఖ నటి ఎమిలీ భారతీయ నటి టబుతో పని చేసినప్పటి అనుభవాన్ని షేర్ చేసారు. ఎమిలీ మాట్లాడుతూ టబు అత్యంత అద్భుతమైన అందమైన నటి. ఆమె జూలియా రాబర్ట్స్ ఆఫ్ ఇండియా అంటూ కీర్తించారు. డూన్ ప్రొఫెసీలో టబుకు పరిమిత స్క్రీన్ సమయం ఉన్నప్పటికీ డ్యాషింగ్ గా కనిపించిందని అభిమానులు ప్రశంసించారు. ప్రోమో ప్రకారం.. డూన్: పార్ట్ వన్ , డ్యూన్: పార్ట్ 2లో చిత్రీకరించిన సంఘటనలకు ముందు కాల వ్యవధిలో సాగే కథతో తాజా చిత్రం రూపొందింది. డూన్: బట్లెరియన్ జిహాద్ తర్వాత మర్మమైన బెనే గెస్సెరిట్ సోదరిత్వం మూలాలను ప్రదర్శిస్తూ పాల్ అట్రీడెస్ ఎదుగుదలకు 10,000 సంవత్సరాల ముందు జరిగే కథను తాజా చిత్రంలో చూపిస్తున్నారు. ది డ్యూన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఫ్రాంచైజ్ ఫ్రాంక్ హెర్బర్ట్ రాసిన అదే పేరుతో 1965 నవల ఆధారంగా రూపొందింది. 2016లో లెజెండరీ ఎంటర్‌టైన్‌మెంట్ డూన్ బుక్ సిరీస్ టెలివిజన్ సినిమా హక్కులను పొందింది. 2017 నాటికి డెనిస్ విల్లెనెయువ్ దర్శకుడిగా రెండు భాగాల సినిమా కథలను అభివృద్ధి చేయడం ప్రారంభించారు. 2019లో లెజెండరీ టెలివిజన్ విల్లెన్యూవ్ చిత్రాల ఆధారంగా స్పిన్ ఆఫ్ సిరీస్‌ను ప్రారంభించారు. అదే సంవత్సరం పలువురు సృజనాత్మక ప్రతిభావంతులు ప్రాజెక్ట్‌లో చేరారు. అనేక సృజనాత్మక పునర్విమర్శల తర్వాత షాప్కర్ షోరన్నర్‌గా మారారు. అన్నా ఫోయర్స్టర్ జూన్ 2023 నాటికి చాలా ఎపిసోడ్‌లకు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆరు-ఎపిసోడ్‌లతో HBO ఒరిజినల్ సిరీస్ కోసం అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. డూన్: ప్రొఫెసీ నవంబర్ 18న ఉదయం 6:30 గంటలకు ప్రదర్శితం కానుంది. ప్రతి సోమవారం కొత్త ఎపిసోడ్‌లు వస్తాయి. జియోసినిమా ప్రీమియంలో ఈ షో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, బెంగాలీ, మరాఠీ భాషల్లో స్ట్రీమింగుకు అందుబాటులో ఉంటుంది.

# నాని - ప్రభాస్.. ఇద్దరు ఇద్దరే





ఇండియన్ నెంబర్ వన్ హీరోగా ప్రభాస్ తనకంటూ ప్రత్యేకమైన మార్కెట్ ని క్రియేట్ చేసుకున్నారు. ప్రస్తుతం అతనికి 500o కోట్ల మార్కెట్ ఉందనే మాట వినిపిస్తోంది. ఇతర హీరోలు అందరూ ఒక సినిమా చేయడానికి రెండు, మూడేళ్ల సమయం తీసుకుంటూ ఉంటే ప్రభాస్ ప్రతి ఏడాది కచ్చితంగా ఒక సినిమాని ప్రేక్షకుల ముందుకి తీసుకొని వస్తున్నాడు. అతని మూవీ క్యాలెండర్ కూడా అలాగే సెట్ చేసుకున్నాడు. ప్రభాస్ చేతిలో ఉన్నన్ని సినిమాలు ఇండియాలో ఏ ఇతర హీరోకి లేవని చెప్పాలి. ఏకంగా ఐదు సినిమాలు ప్రభాస్ లైన్ అప్ లో ఉన్నాయి. ఈ సినిమాలన్నింటి బడ్జెట్ 3000 కోట్ల పైనే ఉండొచ్చని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. భారీ బడ్జెట్ సినిమాలు చేస్తోన్న కూడా ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా ఒకదాని తర్వాత ఒకటిగా మూవీస్ ని కంప్లీట్ చేసే పనిలో ప్రభాస్ ఉన్నారు. ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ మూవీ షూటింగ్ లో ఉన్నారు. రీసెంట్ గా సలార్ మూవీ షూటింగ్ కూడా స్టార్ట్ చేశారని టాక్ వినిపించింది. మరో వైపు హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఫౌజీ కూడా సెట్స్ పైనే ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత ప్రభాస్ ఈ మూవీ షూటింగ్ లో జాయిన్ అవుతారనే ప్రచారం నడుస్తోంది. ఇలా మూడు సినిమాలు సెట్స్ పైన ఉండగానే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ మూవీ షూటింగ్ కూడా ప్రభాస్ స్టార్ట్ చేస్తాడనే టాక్ తెరపైకి వచ్చింది. డిసెంబర్ లో ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అవుతుందని నిర్మాత భూషణ్ కుమార్ చెప్పారు. ప్రభాస్ చేస్తోన్న ప్రతి సినిమాలో భిన్నమైన లుక్, డిఫరెంట్ బాడీ షేప్ లో కనిపించాల్సి ఉంటుంది. అయిన కూడా ఇన్ని సినిమాల షూటింగ్ ఒకేసారి ఎలా హ్యాండిల్ చేస్తున్నాడనే ప్రశ్న వినిపిస్తోంది. ప్రభాస్ తరహాలోనే మీడియం రేంజ్ హీరోలలో నేచురల్ స్టార్ నాని కూడా ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. అలాగే రెండు, మూడు సినిమాలు లైన్ అప్ లో పెట్టుకున్నాడు. ప్రస్తుతం నాని హిట్ 3 మూవీ షూటింగ్ లో ఉన్నారు. ఇది పూర్తి చేసిన వెంటనే శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో సినిమాని పట్టాలెక్కిస్తాడు. దాని తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక మూవీ సిద్ధంగా ఉంది. వీటి మధ్యలో శివ నిర్వాణ దర్శకత్వంలో ఒక సినిమా కంప్లీట్ చేయడానికి ప్లాన్ చేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇలా స్ట్రాంగ్ లైన్ అప్ సెట్ చేసుకొని ఏడాదికి ఒక సినిమాని నాని కూడా ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన స్టార్స్ కి సాధ్యం కానిది బిగ్ హీరోలలో ప్రభాస్, మీడియం రేంజ్ లో నానికి ఏడాదికి ఒక సినిమా అందించడం ఎలా సాధ్యం అవుతుందని మాట్లాడుకుంటున్నారు. వీరిని చూసి మిగిలిన స్టార్స్ అందరూ మూవీస్ ప్లానింగ్ చేసుకోవాలనే కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330